

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 09 అక్టోబర్ 2022 పేజీలు : 04

# శ్రీ నెట్టికంటి ఆంజినేయస్వామిని దర్శించుకున్న పిజెఆర్

- స్వీట్లు, దుస్తులు పంపిణీ చేసిన పిజెఆర్.. - ప్రతి ఒక్కరూ సేవా మార్గంలో నడవాలి : జీవా నందరెడ్డి



ఆంజినేయస్వామిని దర్శించుకుని వస్తున్న పిజెఆర్



పేదలకు దుస్తులను పంపిణీ చేస్తున్న జీవానందరెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త బ్యూరో**

ప్రతి ఒక్కరూ సేవా మార్గంలో నడవాలని పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గం కసాపురంలో వెలిసిన శ్రీ నెట్టికంటి ఆంజినేయస్వామి వారిని దర్శించుకున ్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి, అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి వృద్దులకు అనాధలకు శనివారం జీవానందరెడ్డి స్వీట్లు దుస్తులు పంపిణీ చేశారు. జీవానందరెడ్డి మాట్లాడుతూ.. నా జన్మదిన రోజు శనివారం అని ప్రతి శనివారం ఆశ్రమంలో కానీ అనాధలకు వృద్దులకు కానీ సేవా కార్యక్రమాలు చేస్తానన్నారు. ఇక్కడ ఉన్నటువంటి అనాధలు, వృద్దులు, చిన్న పిల్లలు బట్టలు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో వారికి దుస్తులు పంపిణీ చేశామన్నారు. ప్రతి ఒక్కరూ సేవే లక్ష్యంగా ముందుకు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మాజీ జడ్పిటిసి అండ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి దాసరి లక్ష్మికాంతమ్మ, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ కరిడి కొండ సూరి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు, నాగిరెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, మారుతి వరప్రసాద్‌రెడ్డి, శ్రీరాములు, రామారావు, మల్లయ్య, జైపాల్‌రెడ్డి, పాల హనుమంతరెడ్డి, విజయభరత్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, పాలాక్షిరెడ్డి, విజయ్‌భరత్‌రెడ్డి, ్రసాద్‌రెడ్డి, పాలాక్షిరెడ్డి, రమేష్‌యాదవ్, మక్బుల్, ఓబులేసు, సుంకిరెడ్డి, మహేష్, కళ్యాణ్ ఉరుకుందప్పా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గం సోలార్‌పార్కు

# మరో లేపాక్షి నాలెడ్జ్ హాబ్ కాకూడదు

**అనంతపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త బ్యూరో**

రాయదుర్గం సోలార్ పార్కు ఏర్పాటు ప్రతిపాదన తీరు అనేక అనుమానాలను రేకెత్తిస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అనంతపురంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కొందరు అధికార పార్టీ నాయకుల స్వార్థానికో ప్రైవేట్ సంస్థల స్వీయ ప్రయోజనాలకో వేలాది ఎకరాల రైతుల భూములు బలి కాకూడదన్నారు. ఇది ఇంకో లేపాక్షి నాలెడి ్జ హాబ్ కుంభకోణంగా మారిపోకూడదన్నారు. రాష్ట్రంలోనే తొలిసారి రైతుల భూములు కొనుగోలు చేయకుండా కేవలం లీజు ఒప్పందాలతో సుమారు 15 వేల ఎకరాలు సేకరించాలని ప్రతిపాదించడం, నోడల్ ఏజెన్సీగా సోలార్ పార్కుల ఏర్పాటులో ఎంత మాత్రం అనుభవం లేని నెడ్‌క్యాప్ సంస్థను నియమించడం అనుమానాలను బలపరుస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సోలార్ పార్కుల ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పోరేషన్ చూడాల్సి ఉందన్నారు. ఈ సంస్థ 2015 నుంచి ఇప్పటిదాకా రాష్ట్రంలోని అనంతపురం, కర్నూలు, కడప, కృష్ణా జిల్లాల్లో సుమారు నాలుగు వేల మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ పార్కులను అభివృద్ధి చేసిందన్నారు. ప్రస్తుతం ఆయా పార్కుల్లో పలు ప్రైవేటు సంస్థల ఆధీనంలో విద్యుదుత్పత్తి జరుగుతోందన్నారు. సోలార్ పవర్ కార్పోరేషన్ రైతుల నుంచి భూములు కొనుగోలు చేసి, మౌలిక వసతులను కల్పించి, ఆసక్తి కల్గిన ప్రైవేట్ సంస్థలకు వాటిని అప్పజెప్పడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అయితే రాయదుర్గం ప్రాంతంలో ఏర్పాటు చేయాలనుకుంటున్న సోలార్ పార్కునకు నోడల్ ఏజెన్సీగా సోలార్ పవర్ కార్పోరేషన్‌ను ఎందుకు నియమించలేదో పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక వాడల అభివృద్ధిలో విశేష అనుభవమున్న ఏపిఐఐసి సంస్థ ద్వారా అయినా భూ సేకరణ జరిపితే కొంత గ్యారంటీ ఉంటుందన్నారు. సదరు సంస్థ ద్వారా ఎందుకు భూ సేకరణ చేయడం లేదో ప్రజలకు తెలియజెప్పాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో పావగడ పరిసరాల్లో లీజు ప్రతిపాదికన సోలార్ పార్కును గతంలో ఏర్పాటు చేశారన్నారు. అయితే అక్కడ పండ్ల మొక్కలు, ఇతర చెట్లకు, బోరు బావులకు అధిక మొత్తంలో పరిహారం ఇచ్చారన్నారు. ఇక్కడ మాత్రం అన్ని రకాల భూములకు ఒకే లీజు రేటు నిర్ణయించడం సహేతుకమన్నారు. సోలార్ పార్కుకు రైతులు భూమిలివ్వడం వల్ల ప్రతి ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలిచ్చే రైతు భరోసా సాయాన్ని కోల్పోవాల్సి ఉంటుందన్నారు. సుమారు 4670 మెగా వాట్ల సామర్థ్యంతో సోలార్‌పార్కులను ఏర్పాటు చేస్తామని సోలార్ ఎనర్జీ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా అదానీ సంస్థ 2020లోనే ఒప్పందం చేసుకున్నా, ఈ నాటికీ ఒక్క మెగా వాట్ కూడా నెలకొల్పలేదన్నారు. ఇప్పటికే పరిశ్రమలు వస్తాయన్న భావనతో, వాటిలో తమ పిల్లలకు ఉద్యోగావకాశాలుంటాయన్న ఆశతో కొడికొండ పరిసరాల్లో లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు 8800 ఎకరాల విలువైన భూములిచ్చిన రైతులు ఏళ్ల తరబడి ఎలా విలపిస్తున్నారో కళ్లారా చూస్తున్నామన్నారు. రాయదుర్గం సోలార్‌పార్కు ముసుగులో సేకరించే 15 వేల ఎకరాల భూముల రైతులకు అలాంటి చేదు అనుభవం రాకుండా ఉండాలంటే పారదర్శకంగా వ్యవహారాలు నడపాలని కాలవ సూచించారు. రైతుల నుంచి భూములను కొనుగోలు చేయాలని, లేని పక్షంలో సోలార్ పవర్ కార్పోరేషన్ లేదా ఏపిఐఐసి సంస్థలతో ఒప్పందాలుండేలా చూడాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ఉషాశ్రీచరణ్, ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి



బాధితురాలు కుటుంబాన్ని పరామర్శిస్తు మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

**తనకల్లు, అక్టోబర్ 8 ప్రభాతవార్త**

తనకల్లు మండలం, ఎర్రబల్లి గ్రామానికిచెందిన ఇంటర్మీడియెట్ చదువుతున్న సంధ్యారాణి ఆత్మహత్య చేసుకున్న విషయం అందరికీ విధితమే. ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు గాను నేడు రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.వి. ఉషాశ్రీచరణ్, కదిరి శాసనసభ్యులు డాక్టర్ పెడబల్లి వెంకటసిద్దారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇంటర్మీడియెట్ చదువుతున్న సంధ్యారాణజ ఒక తెలుగు దేశం పార్టీకి చెందిన ఇంతియాజ్ చేతిలో రకరకాలైన వేదింపులకు, బెదిరింపులకు తాళలేక ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న ఇలాంటి దుర్మార్గపు పనులకు చంద్రబాబునాయుడు సమాధానం చెప్పాలన్నారు. నిన్నటి దినం జరిగిన సంధ్యారాణి ఆత్మహత్యకు చంద్రబాబునాయుడు పూర్తి బాధ్యత వహించాలన్నారు. నింధితుడిని కఠినంగా శిక్షించే విధంగా చ ర్యలు చేపడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ కుటుంబానికి అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంధ్యారాణి కుటుంబాన్ని ఓదార్చేందుకు రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి విచ్చేసి, ఆ కుటుంబానికి అన్ని విధాలా ధైర్యాన్ని అందించారన్నారు. ఒక బిడ్డను కోల్పోయిన ఆ కుటుంబ బాధ వర్ణనాతీతం అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని కరుకుంటూ, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం తరుపున చర్యలు తీసుకుంటామన్నారు. వీరితోపాటు స్థానిక మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులునాయుడు, మార్కెట్ యార్డు చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, టీచర్ సుకుమార్‌రెడ్డి, ఎంపిటిసి చలపతి, వైస్ సర్పంచు శివన్న, టెంపుల్ కమిటీ చైర్మన్ గోపాలకృష్ణ, చిదానందరెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రామ్‌దేశాయ్, కొండా మల్లికార్జున, బాబాఫకృద్దీన్, పోలం సిద్దారెడ్డి, మాజీ ఎంపిటిసి వేమనారాయణ, రాధాకృష్ణ, పూల బ్రహ్మానందరెడ్డి, బాబాఫకృద్దీన్, ఫణికర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, శివన్న, అశ్వర్థ, హరినాథ్‌రెడ్డి, నాగరాజు, దాదెప్ప, అయూబ్, అశ్వర్థ తదితరులు పరామర్శించారు.



బాధితురాలిని పరామర్శించడానికి వెళ్తున్న మంత్రి, ఎమ్మెల్యే

# ప్రజల అభిమానమే జగనన్న ధైర్యం

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



పథకాల గురించి అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పద్మావతి

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 8 ప్రభాతవార్త**

ప్రజల ఆదరాభిమానాలు ఉన్నంతవరకు ఏ దుష్ట చతుష్టయం ఎన్నికుట్రలు పన్నినా జగనన్నను ఏమిచేయలేరని శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శనివారంబుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు ప్రజలకు జగనన్న అందించే సంక్షేమపథకాలే ఎల్లవేళలా తమకు అండగా ఉంటాయన్నారు. సంక్షేమ పథకాలవల్ల ప్రజజలు ఎంతో సంతోషంగా ఉన్నారో గ్రామ గ్రామంలో తిరుగుతుంటే తెలుస్తుందన్నారు. ప్రతిపక్ష పార్టీ నేతలు ఒక్కసారి ఇవ్వన్ని తెలుసుకొని మాట్లడాలన్నారు. కాలనిలో సంక్షేమ పథకాలగురించి అడిగి తెలుసుకున్నారు. జగన్న ప్రభుత్వంలో తమకి సంక్షేమ పథకాలు అందుతున్నందుకు ఎంతో సంతోషంగ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆలూరి రమణరెడ్డి, ఆలూరి ఎర్రిస్వామిరెడ్డి, ఎంపిపి సునీత, జడ్పిటిసీ నీలం భాస్కర్, సర్పంచు పార్వతి, ఎంపిడిఓ తేజోత్స్న, వైస్‌సర్పంచు వరలక్ష్మి, మనేరు కొండమ్మ, సూర్యనారాయణ, ఎంపిటిసి కాలవ వెంకటలక్ష్మి, శిరీష, కోఆప్షన్ మెంబర్ రషీద్, వైస్‌ఎంపిపి లక్ష్మినారాయణ, పురుషోత్తం, పెద్దకొండయ్య, పూలనారాయణస్వామి, ముత్యాలుశీనా, కాలవ నారాయణస్వామి, చంద్రమోహన్, వార్డుమెంబర్ డీలర్ కుళ్ళాయప్ప, డీలర్ భాస్కర్, జంతులూరు రామ్మోహన్‌రెడ్డి, ప్రసాద్, గంగరాజు, రంగా, పూలరంగా, తోపాటు వివిదశాఖల అధికారులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తతో..పొర్టుని హిందూ స్మశానవాటిక, జగనన్న కాలనీలు కంపు..కంపు

- తడి పొడి లక్ష్యం మేజర్‌లో నిరుపయోగం..స్థల కొరతే కారణమా
- పాలకులు, పరిపాలకులు హిందువులే... కానీ హిందువులకు ఏది స్మశానవాటిక
- ఇద్దరు మంత్రులు గద్దెనెక్కినా ఓటు వేసిన హిందువులకు ఏది స్మశానవాటిక



స్మశానవాటిక స్థలం కేటాయించిన సందర్బంలోని ఫోటో (ఫైల్‌ఫోటో)



స్మశానవాటికతో పాటు జగనన్న నివాసాల వద్ద చెత్తకుప్ప డంప్‌యార్డు

**గోరంట్ల, అక్టోబర్ 8 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప ్తంగా తడి పొడి చెత్తను గ్రామ వీధుల నుండి సేకరించి వాటి ద్వారా సంపద సృష్టించి తద్వారా లభించే డబ్బుతో గ్రామాభివద్ది చేయాలన్న లక్ష్యంతో లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి ప్రత్యేక షెడ్ల ఏర్పాటు చేసి వాటిలో సేకరించిన తడి పొడి చెత్తను సంపదగా తయారు చేయాలన్న లక్ష్యం గోరంట్ల మేజర్ పంచాయతీలో నిరుపయోగంగా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి. గోరంట్ల పంచాయతీలో ఇటీవల వరకు కూరగాయల సంత ప్రాంతంలో ఒక షెడ్డు కట్టి అక్కడ పట్టణ వ్యాప్తంగా సేకరించిన చెత్తను నిల్వచేసే వారు. అయితే నివాస ప్రాంతాలతో పాటు ఆ నిల్వల సమీపంలో ప్రభుత్వ పాఠశాలతో పాటు రావికుంటచెరువు పూర్తిగా నీటితో నిండడంతో నిల్వ చేసిన చెత్త రోజురోజుకు దుర్గంధం రేకెత్తించింది. దీంతో తనిఖీలకు వచ్చిన అధికారులు స్థానిక ప్రజల ఫిర్యాదులతో ఆ చెత్తను మరొక చోటికి మార్చాలన్న ఆదేశాలు స్థానిర పంచాయతీ అధికారులకు అందాయి. అయితే స్థలం ఎక్కడా లేకుండడంతో గత టిడిపి హయాంలో అప్పటి ఎమ్మెల్యే బికె పార్థసారధి చొరవతో హింధువుల అభ్యర్థన మేరకు ఎముకలగుట్టపల్లి వెళ్లే దారిలో దాదాపు ఒకటిన్నర ఎకరా స్థలాన్ని హిందూ స్మశానవాటికకు కేటాయించి ముళ్లకంపల తొలగింపు కార్యక్రమాన్ని పార్థసారధి చొరవతో అప్పట్లో చేపట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పంచాయతీ అధికారులు ఆ స్మశానవాటిక స్థలంలో ఇటీవల కొంతకాలంగా సేకరించిన చెత్తను డంప్‌లా తయారు చేశారు. అయితే ప్రధానంగా ఆ స్మశానవాటికకు అనుకుని జగనన్న ఇళ్లను పేద ప్రజలకు ఇవ్వడం వారు ఇళ్లు కట్టుకున్న సంఘటన చోటు చేసుకుంది. అయితే ఒక్కడే అసలు సమస్య ప్రారంభమైంది. పట్టణంలో ఎవరైనా మృతి చెందితే ఆ శవాన్ని తీసుకెళ్లాలన్నా ప్రభుత్వం మంజూరు చేసిన ఆ ఇళ్ల స్థలంలో ఇంటి పనులకు వెళ్లాలన్నా అక్కడ నివాసం వుండాలన్న నిల్వ చేసిన చెత్త నుండి వెలువడే దుర్గంధం ఆ ప్రాంతవాసులకు నరకయాతనగా మారిందని గగ్గోలు పెడుతున్నారు. ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో స్థానికులు మంత్రిగా పనిచేసినప్పటికి ప్రస్తుత ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసినప్పటికి ఏ ఒక్కరు హిందూస్మశానవాటికపై దృష్టి సారించకపోవడం, మెజార్టీ హిందువుల ఓట్లతో గెలిచిన ఆ హిందునాయకులే సొంత మతంపై మమకారం లేకుండా పోయిందని పలువురు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే పాలనలోను, పరిపాలనలోను మెజార్టీ వర్గం వారే వున్నప్పటికి కనీసం అవసరం అయిన స్మశానవాటిక లేకపోవడం దారుణమని ఎవరైనా మృతి చెందిదే చిత్రావతి నది ఒడ్డున, పెద్దచెరువు గట్టున ముళ్లపొదల్లో ఖననం చేసుకునే దారుణమైన పరిస్థితి హిందువులకు దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పంచాయతీ కార్యదర్శి వివరణ :** ఈ సంఘటనపై స్థానిక మేజర్ పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ వద్ద గతంలో డంపింగ్‌యార్డుతో పాటు తడి పొడి చెత్త వేరుచేసే షెడ్డు నిర్మించామని అనంతరం స్థానికుల ఫిరా ్యదుతో అక్కడి నుండి తొలగించే పరిస్థితి వచ్చిందన్నారు. మరో ప్రాంతంలో చెత్త నిల్వల ఏర్పాటుకు భూమి కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఎన్నిమార్లు అడిగినా చొరవ చూపలేదని దాని కారణంగా తాత్కాలికంగా ఆ స్మశానవాటిలో చెత్త నిల్వ చేయాల్సి వచ్చిందని అధికారులు స్థలం కేటాయించగానే అక్కడ వేయడం మానుకుంటామని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రధానంగా రావికుంటచెరువు కట్ట సమీపంలో విలువైన పంచాయతీకి చెందిన 75 సెంట్లు జాగా అనువైనదిగా వున్నప్పటికి ఆ స్థలంలో కొందరు పలుకుబడి కలిగిన వ్యక్తులు వారికి ఎలాంటి వ్రాతపూర్వకంగా ఆధారాలు లేకపోయినప్పటికి ఆ స్థలం మాదంటూ కొందరు అధికారులపై పెత్తనం చెలాయిస్తూ ఆ విలువైన 75 సెంట్ల భూమిని కాజేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్మశానవాటికలో నిల్వ వుంచిన డంపింగ్ తొలగించి హిందువుల మనోభావాలు దృష్టిలో వుంచుకుని ఆ స్మశానవాటికకు ప్రహరీ ఏర్పాటు చేస్తే బాగుటుందని పలువురు అభిప్రాయపడ్డారు.

**డంపింగ్‌కు స్థలం సేకరించుకోలేరా : ఈశ్వర్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు :** గోరంట్ల పంచాయతీ ద్వారా సేకరించిన చెత్త నిల్వ చేసుకునేందుకు కనీసం కావాల్సిన స్థలాన్ని కూడా పంచాయతీ ద్వారా సేకరించి చెత్తను నిల్వ చేసుకునేందుకు కనీసం కావాల్సిన స్థలాన్ని కూడా స్వీకరించుకోలేని దీనస్థితిలో గోరంట్ల పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు వుండడం సిగ్గుచేటని ఆక్రమణకు గురైన స్థలాన్ని స్వాధీన పరుచుకుంటే సమస్య పరిష్కారమవుతుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు మండల బిజెపి నాయకులు ఈశ్వర్‌రెడ్డి.



**శవాలకు ఆరడుగులు స్థలం ఇవ్వలేరా : శంకర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు :** హిందువుల మనోభావాలను దృష్టిలో వుంచుకుని కనీసం కుటుంబలో మృతి చెందిన శవానికి స్థలం కూడా చూపించలేని దారుణమైన స్థితిలో పాలకులు వున్నారంటూ మండిపడ్డారు కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు శంకర్‌రెడ్డి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించకపోతే బిజెపి ఆధ్వర్యంలో హిందువుల పక్షాన ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ది చెప్పండి

- 2024లో టీడీపీ విజయానికి నాంది కావాలి - పరిటాల సునీత, బికె.పార్థసారథి పిలుపు

**అనంతపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త బ్యూరో**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కుతో ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని మాజీ మంత్రి పరిటాల సునీత, హిందూపురం పార్లమెంటు తెదేపా అధ్యక్షులు బికె.పార్థసారథి పిలుపునిచ్చారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటరు నమోదుపై ఇవాళ అనంతపురం నగరంలో పరిటాల సునీత స్వగృహంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌గోపాల్‌రెడ్డి, హిందూపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు బి.కె.పార్థసారథి, రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శిలు, క్లస్టర్ ఇన్‌చార్జ్లు ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరాఉ మాట్లాడుతూ.. డిగ్రీ చదువుతున్న వారితో ఓటరుగా నమోదు చేయించే బాధ్యత మనం తీసుకోవాలన్నారు. 2019 అక్టోబర్ 1వ తేదీలోపు డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. 2022 అక్టోబర్ 1 నుంచి నవంబర్ 7వ తేది వరకు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అవకాశం ఉందని, ఫారం-18తోపాటు ఆధార్‌కార్డు, ఓటరు కార్డు, ఫోటోలు, సర్టిఫికెట్లు జత చేయాలన్నారు. వీటిని పూర్తి చేసిన ఫారాలు తహశీల్దార్, ఆర్డిఓ కార్యాలయాల్లో అందజేయాలని సూచించారు.

**2024 ఎన్నికల్లో విజయవానికి నాంది కావాలి :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు 2024లో టీడీపీ విజయానికి నాంది కావాలని పరిటాల సునీత, హిందూపురం పార్లమెంట్ తేదేపా అధ్యక్షులు బి.కె.పార్థసారథి పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు ఇబ్బంది పడుతున్నట్లుగానే చదువుకున్న వారు, ఉద్యోగులు కూడా ఇబ్బందులు వ డ ు త ా న ్న ర న్నా ర ు. ప్రధానంగా ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వారిపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాంభూపాల్‌రెడ్డి ఓటరుగా నమోదు చేసుకునే విధానం గురించి నాయకులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ ఎన్నికల్లో గెలిపించిన అనంతరం నిరుద్యోగులు, ఉద్యోగుల సంక్షేమం కోసం పాటు పడతానని హామీ ఇవ్వడం జరిగింది.





మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

# పైప్‌లైన్ మరమ్మత్తు పనులు పూర్తి

- పర్యవేక్షించిన ఎమ్మెల్యే అనంత - నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని సూచన

**అనంతపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త బ్యూరో**

ఎట్టకేలకు నగరంలోని 41వ డివిజన్ పరిధిలో ఉన్న కైలాసం రోడ్డులో నడిమివంక బ్రిడ్జి కింద తాగునీటి పైప్‌లైన్ మరమ్మత్తు పనులు పూర్తయ్యాయి. అధిక వర్షాలతో నడిమివంకలో నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో ఇక్కడ పైప్‌లైన్ దెబ్బతినింది. దీంతో మొదటి రోడ్డు, రెండో రోడ్డు, ఆర్‌కె నగర్, సోమనాథ్‌నగర్, ఎంజి కాలనీ, కమలానగర్, వేణుగోపాల్ నగర్‌లోని ట్యాంకులకు తాగునీటి సరఫరాలో అంతరాయం కలిగింది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం నుంచి మరమ్మత్తు పనులు చేపట్టారు. పగలు, రాత్రి అని లేకుండా నగర పాలక సంస్థ సిబ్బంది శ్రమించారు. శనివారం మధ్యాహ్నం మరమ్మత్తు పనులను అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పరిశీలించారు. నీటి సరఫరా విషయమై ట్యాప్ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ బాషా, ఏఈలు బాబావలి, సాయినాథ్‌లను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు పైప్‌లైన్ లీకేజీ కాకుండా పనులు పూర్తి చేశారు. అనంతరం ట్యాంకులకు నీటి సరఫరా చేపట్టారు. ఎమ్మెల్యే అనంత వెంట డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కార్పోరేటర్లు లక్ష్మిదేవి, 41వ డివిజన్ కన్వీనర్ రాధాకృష్ణ, వైసీపీ నేతలు చింతకుంట మధు, దాదు, గంగాధర్, రమణారెడ్డి తదితరులు ఉన్నారు.



దగ్గరుండి పైప్‌లైన్లను మరమ్మత్తు చేయిస్తున్న ఎమ్మెల్యే

## ఉపాధి కల్పించి వలసలు నివారిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచు

**డి.హిరేహాళ్ సెప్టెంబరు 8 ప్రభాతవార్త :**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం ద్వారా విరివిగా ఉపాధి పనులు గుర్తించి కాలీలు ఇతర రాష్ట్రాల కు, ప్రాంతా లకు వలసలు వెళ్ళ కుండా నివారిద్దామని సోమలాపురం సర్పంచు సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చా రు. శనివారం డి.హిరేహాళ్ మండలంలోని సోమలాపురం



సమావేశంకు హాజరైన గ్రామస్థులు

గ్రామంలో సర్పంచు ఉపాధి పథకం ఏపీఓ ఓబులప్ప, టిఏ నరసన్న, ఎఫ్ఏ గంగాధర, ఉపాధి హామీ పథకం కూలీలతో కలసి సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ:గా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం సిబ్బంది గ్రామంలో విరివిగా ఉపాధి పనులు గుర్తించి కూలీలు వలసలు వెళ్ళకుండా అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అధిక సంఖ్యలో పనులు చేయడంవల్ల ఇటు గ్రామాభివృద్ధికి, అటు కూలీలకు గ్రామంలోనే ఉపాధి లభిస్తుందని ఈ అవకాశాన్ని గ్రామంలోని వ్యవసాయ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. జాబ్‌కార్డున్న ప్రతి కూలి ఉపాధి పనులకు తరలి వెళ్ళాలని పనులు అధికంగా చేయడంతో గ్రామానికి 40 శాతం మెటీరియల్ కాంపోనెంటు నిధులు అందుతాయని ఆ నిధులతో తమ గ్రామ పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేసుకునేందుకు అకాశం ఉందని ఇది ప్రతి జాబ్ కార్డున్న కూలీ గర్తించాలని సర్పంచు తెలిపారు. ఏపీఓ మాట్లాడుతూ అయిదు ఎకరాలోపు భూమి కలిగిన రైతుకు ఉపాధి హామీ కూలీల ద్వారా గుంతలు తవ్వించి ఉచితంగా పలు రకాల పండ్ల మొక్కలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా మొక్కల పెంపకంకు అవసరమైన నీటిని, మొక్కల సంరక్షణకు అవపరమైన గ్రీన్ గ్రార్డ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## కుమారున్ని కోల్పోయిన యుడిసి దాసరి చిరంజీవి



మృతి చెందిన యుడిసి కుమారుడు లోకేష్‌చరణ్‌సాయి (ఫైల్‌ఫోటో)

**బొమ్మనహాళ్, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని శ్రీధరఘట్ట గ్రామంలోగల పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న దాసరి ఉమాగౌరి వైఫ్/ఆఫ్ దాసరి చిరంజీవి దంపతుల ఏకైక కుమారుడు లోకేష్ చరణ్‌సాయి (14) హఠాన్మరణం చెందడంతో కుటుంబ సభ్యులను పిహెచ్‌సి డాక్టర్ తహరున్నీసా, శ్రీధరఘట్ట పిహెచ్‌సి డాక్టర్ వివేకానంద, యుడిసి నాయుడు, వారితోపాటు బొమ్మనహాళ్ పిహెచ్‌సి, శ్రీధరఘట్ట పిహెచ్‌సి సిబ్బంది వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబాన్ని దేవుడు అన్ని విధాలా దేవుడు ఆదుకోవాలని, వారికి శక్తి ధైర్యం అందించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామ న్నారు. మృతుడి తండ్రి దాసరి తండ్రి శ్రీధరఘట్ట పిహెచ్‌సిలో యుడిసిగా విధులు నిరవహిస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

## మిలాదున్ నబికి ముస్తాబైన మసీదులు

**బొమ్మనహాళ్, అక్టోబర్ 8 ప్రభాతవార్త**
మండల పరిధిలోని గోనేహాళ్, దర్గా హొన్నూరు, గోవిందవాడ, శ్రీధరఘట్ట, చంద్రగిరి, కల్లుహొళ్ల, ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, నేమకల్లు, ఉంతకల్లు, తారకాపురం, ఏలంగి, గ్రామాల ముస్లిం సోదరులు మిలాదున్ నబి సందర్భంగా మసీదులను విద్యుత్ బల్బులతో అలంకరించినట్లు మసీదు పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం ప్రతి ముస్లిం సోదరులు వారివారి గృహాలలో ప్రత్యేక ప్రత్యేక పాతెహా, చదివింపులు నిర్వహిస్తారు. ఆదివారం ఆయా గ్రామాల పుర వీధుల గుండా మహ్మద్ ప్రవక్త (స.అలై.స) జులూఫ్ తీయబడునని ఇందులో ప్రతి ముస్లిం సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయా మసీదుల ముతవల్లులు కోరారు.

## ఇందనం పొదుపు చేసిన డ్రైవర్లకు అవార్డులు, ప్రోత్సాహకాలు

**- నగదు ప్రోత్సాహకాలు అందించిన డీయం బాలాజీ దయాల్**



డ్రైవర్లకు చెక్కును అందిస్తున్న డీయం బాలాజీ దయాల్

**ఉరవకొండ, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**
ఇందన పొదుపుతో ఆర్టీసీను లాభాల బాట పట్టించవచ్చని ఉరవకొండ ఆర్టీసీ డిపో మేజేజర్ బాలాజీ దయాల్ పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక ఆర్టీసీ డిపోలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఇందనం పొదుపు చేసిన నలుగురు ఉత్తమ డ్రైవర్లకు ఆయన అవార్డులు ప్రదానం చేసి నగదు ప్రోత్సాహకాలు అందించారు. ఈ ఏడాది ఆగస్టు నెలలో 75 లీటర్ల డీజిల్ పొదుపు చేసి సంస్థకు 7,500 రూపాయలు ఆదా చేసి మొదటి స్థానంలో నిలిచిన డ్రైవర్ బి.చిన్నయ్యకు 500 రూపాయలు నగదును, 57 లీటర్ల డీజిల్ పొదుపు చేసి సంస్థకు 5,700 రూపాయలు ఆదాచేసి రెండవ స్థానంలో నిలిచిన వి.మల్లికార్జునకు 300 రూపాయలు నగదును అందించారు. సెప్టెంబర్ నెలలో 138 లీటర్ల డీజిల్ పొదుపు చేసి 13,800 రూపాయలు ఆదా చేసి మొదటి స్థానంలో నిలచిన యు.మధుకు 500 రూపాయలు, 115 లీటర్లు డీజిల్ పొదుపు చేసి 11,500 రూపాయలు ఆదా చేసి రెండవ స్థానంలో నిలిచిన యం.అంబకుమార్‌కు 300 రూపాయలు నగదును అందించి ప్రోత్సహించారు. ప్రతి ఒక్క డ్రైవర్ డీజిల్‌ను పొదుపుచేసి ఉత్తమ డ్రైవర్లుగా ఎంపిక కావాలని డీయ ం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిద యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

## భూ వివాద పరిష్కారంకు వెళితే వైసీపీ కండువా కప్పడమా

**- ఇది ఏమిరాజకీయ తంత్రం బాబోయ్- తెలుగు తమ్ముళ్లు**



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**రాయదుర్గంటౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**
ఎమె ్మల్యే కాపు రామచంద్రారెడ్డి వద్దకు భూ వివాద సమస్య పరిష్కారం కోసం వెళ్లిన వారిపై వైసీపీ పార్టీ కండువా కప్పడం ఇదేం రాజకీయ తంత్రం బాబోయ్ అటూ తెలుగు తమ్ముళ్లు విస్మయానికి గురి అయ్యారు. విప్ కాపు తన వద్దకు 40 మంది తెలుగుదేశం పార్టీకి చెందిన వారు స్వచ్ఛందంగా వైసీపీ పార్టీలోకి చేరారని తప్పుడు ప్రచారాలకు తెరలేపుతున్నాడని గుమ్మఘట్ట మండల టీడీపీ నాయ కులు విమర్శించారు. రాయదుర్గం పట్టణంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ ఉస్మాన్, క్లస్టర్ ఇంచార్జి కాలవ సన న్నప్ప, కెపి దొడ్డి నాగరాజు, కొండారెడ్డిలు విలేకర్లతో మాట్లాడారు. మారేంపల్లి గ్రామంలో భూవివాద సమస్య పరిష్కారం కోసం వచ్చిన వాళ్లపై ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి బలవంతంగా కండువా వేసి, పార్టీలో చేర్చుకోవడంపై మండిపడ్డారు. మారెంపల్లి పంచాయతీ తెలుగుదేశం కార్యకర్తలే అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త నీలప్పను బలవంతంగా పార్టీలో చేర్చుకోవడం ఏంటని ప్రశ్నించారు. పైగా 40 కుటుంబాలు పార్టీలో చేరాయని తప్పుడు ప్రచారాలు చేయడం నీకు తగునా అంటూ కాపును నిలదీశారు. గడపగడప మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కాపును అడుగడునా కాపును ప్రజలు నిలదీస్తుండటంతో ప్రజాధారణ కరువైందన్నారు. 2014 ఎన్నికల ఓటమి భయంతోనే ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని ఓడించడానికి ప్రజలు ఉత్సాహంగా, ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు నాగరాజు, రామాంజినేయులు, అయ్యప్ప గారి ఆంజనేయ, ఎం. తిప్పేస్వామి, తిమ్మారాజు, రామాంజి, ఈశ్వర్, హనుమంతరెడ్డి, రుద్రమ్మ, మారెన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో పిచ్చి మొక్కల తొలగింపు



పిచ్చి మొక్కలు తొలగిస్తున్న ఆసుపత్రి సిబ్బంది

**కనగానపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**
స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆసుపత్రి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభు త్వ ఆసుపత్రిలో పిహెచ్‌సి డాక్టర్ భానురేఖ ఆధ్వర్యంలో శనివారం ఆసుపత్రి ఆవరణంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను డాక్టర్ భానురేఖ, ఆసుపత్రి సిబ్బందితో కలసి తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. ఆసుపత్రిలో పిచ్చి మొక్కలు పెరగకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సి న బాధ్యత ఆసుపత్రి సిబ్బందిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, రవీంద్ర, గోపాల్, ఏఎన్ఎం ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నిర్వీర్యం చేస్తుండటాన్ని నిరశిస్తూ అక్టోబర్ 14న అనంతపురంలో ర్యాలీ

**-ఉరవకొండలో కరపత్రాలు విడుదల చేసిన దళిత, గిరిజన సంఘాల నాయకులు**



కరపత్రాలు విడుదల చేస్తున్న వివిద సంఘాల నాయకులు

**ఉరవకొండ, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టును నిరీ ్వర్యం చేస్తున్న రాజకీయ నాయకులు, పోలీసు యంత్రాంగ వైఖరిని నిరశిస్తూ ఈనెల 14న జిల్లా కేంద్రం అనంతపురంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని వివిద దళిత, గిరిజన సంఘాల నాయకులు తెలిపారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో శనివారం వారు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరసన ర్యాలీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి కలెక్టరేట్ వరకు కొనసాగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీలు తమకు అన్యాయం జరిగిందని పిర్యాదులు చేస్తే దళితులపైనే కౌంటర్ కేసులు పెట్టి పోలీసులు రాజకీయ నాయకుల చేతిలో కీలుబొమ్మల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ర్యాలీకు దళిత, గిరిజనులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తిరుపాల్, మోలక బాల రామాంజినేయులు, డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాకులు మీనుగ గోపాల్, ఎంఆర్‌పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు యం.రాజు, చాబాల సర్పంచ్ జగదీష్, నెరమెట్ల ఎల్లన్న, రమేష్, ఎల్లప్ప, రామకృష్ణ, నారాయణస్వామి, నింబగల్లు రాము, గుర్రం రామాంజినేయులు, ఇంద్రావతి గంగాధర్, గంజికుంట రామాంజినేయులు, పాల్తూరు సుంకన్న, విడపనకల్లు ఎర్రిస్వామి, కోనాపురం ఎర్రిస్వామి, రాంపురం చెన్నప్ప, వెలిగొండ పాండు, ఎన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెదయ్యస్వామి జల్ది కార్యక్రమం

**కనగానపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** కురుబల ఆరాధ్య దైవం 77 గుడికట్ల అగ్రగణ్యుడు శ్రీ పెద్దయ్య స్వామి జల్ది కార్యక్రమం మండల కేంద్రంలో శనివారం తెల్లవారుజామున ఘనంగా నిర్వహించారు. పెదయ్య స్వామితోపాటు గొందిరెడ్డిపల్లి ఉజినప్ప, కందుకూరు ఉజ్జినప్ప స్వాములను, గ్రామంలో డోల్లులు, ఉరుములు, తప్పెట్ల, తాళాల మధ్య ఊరేగింపు తీసుకువెళ్లి జల్ది కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఊరేగింపులో గ్రామ దేవత సల్లాపురమ్మస్వామి, పోతులయ్యస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ్లు, పిన్న పెద్దలు, పూజారులు, కురుబలు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## విజిలెన్స్ అధికారులు గ్రానైట్ లారీ పట్టివేత

**మడకశిర టౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** మడకశిర ప్రాంతం నుంచి కర్ణాటక ప్రాంతానికి అక్రమంగా తరిస్తున్న గ్రానైట్ లారీని శనివారం విజిలెన్స్ అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. గుడిబండ మండలం నుంచి కర్ణాటక ప్రాంతమైన బెంగుళూరుకు మడకశిర మండలంలోని గుండుమల గ్రామ రహదారి మీదుగా కర్ణాటక ప్రాంతానికి తరలివెళ్తున్న సమాచారాన్ని విజిలెన్స్ అధికారులకు తెలియడంతో వారు కాపుకాసి ఆ గ్రానైట్ లారీని పట్టుకుని దానికి సంబంధించిన బిల్లును చూపించాలని డ్రైవర్‌ను కోరగా డ్రైవర్ సరైన వివరాలు చూపకపోవడంతో బిల్లులు లేకుండా అక్రమంగా గ్రానైట్ లారీని పట్టుకుని సీజ్ చేసి మడకశిర పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు ఎస్సై నాగేంద్రప్ప తెలిపారు.

## శాస్త్రోక్తంగా శ్రీ నెట్టికంటుని సన్నిధిలో... తిరుమంజన స్నపనం (మహాభిషేకం), మన్యుసూక్తహోమము పూజలు





మన్యుసూక్త హోమము నిర్వహణ దృశ్యం , శ్రీ ఆంజనేయస్వామి ఉత్సవమూర్తికి మహాభిషేకం పూజాకార్యక్రమం.

**గుంతకల్లు, అక్టోబర్ 08 ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీస్వామివారి తిరు(జన్మ)నక్షత్రమైన పూర్వాభాద్ర నక్షత్రమాస మహోత్సవంను పురస్కరించుకుని శ్రీ స్వామి వారి ఉత్సవమూర్తికి తిరుమంజన స్నపనము (మహాభిషేకం), మన్యుసూక్త హోమము కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. శనివారం దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో ఆలయ వేదపండితులు, అర్చకబృందంల సంయుక్తంగా ఆలయపరిధిలోని యాగశాలలో శ్రీస్వాముల వారి ఉత్సవమూర్తులకు తిరుమంజన స్నపనము (పంచామృత, విశేష పూజాద్రవ్యములతో మహాభిషేకం)ను నిర్వహించి ప్రత్యేక అలంకరణలతో పుష్పమాల, తులసీమాలలతో అలంకరించి విశేషపూజలు నిర్వహించారు.
ఈక్రమంలోనే మన్యుసూక ్త హోమము కార్యక్రమంను వైదికంగా చేపట్టారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదములను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పలువురు ఆలయ అధికారులు, సిబ్బందితో పాటు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## గోశాల గోవులకు పశుగ్రాసం విక్రయ కేంద్రం ప్రారంభం

**- ఉచితంగా ధాతల సహకారం ఉన్నా... - నేడు రూ.20లకు ఆలయ అధికారుల విక్రయాలు...**

**- నాడు రూ.10లకు ప్రైవేట్ వ్యక్తుల బహిరంగ విక్రయాలు... - ఇది ధనార్జనకై అధికారుల చర్యల తీరంటున్న భక్తాదుల విమర్శలు...?**



కౌంటర్ ప్రారంభోత్సవ అనంతరం గోశాలలో గోవులకు పశుగ్రాసం అందచేస్తున్న పలువురు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు.

**గుంతకల్లు, అక్టోబర్ 08 ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో భక్తాదుల జేబులకు చిల్లులుగా ధనార్జనే అత్యంత ప్రాధాన్యత లక్ష్యంగా శనివారం గోశాల నిర్వహణలో గోవులకు పశుగ్రాసం విక్రయ కేంద్రం ఏర్పాటుకు ప్రత్యేక పూజలతో అధికారులు ప్రారంభించారు. సదరు గోశాలలో బస చేస్తున్న గోవులకు ఆహార భద్రతలపై ఆలయ అధికారుల అలసత్వం తీరులో గోవులు బక్కచిక్కిన వైనంలో ఉన్నాయన్న విమర్శలు వినిపిస్తుండటం గమనార్హం. సదరు విషయంలో పలువురు ధాతలు పశుగ్రాసంను దేవస్థానంకు తరలిస్తూ అధికారులకు ఉచితంగా అందచేస్తున్న తీరు కూడా ఉన్నాయి. ఈక్రమంలోనే ఆలయంలో చిరు ఉద్యోగులుగా కాంట్రాక్ట్ వైనంలో ప్రైవేట్ వ్యక్తులు తమ కుటుంబ సభ్యులచే పశుగ్రాసం విక్రయాలకు పాల్పడుతూన్న తీరు లేకపోలేదు. వారు కేవలం భక్తాదుల నుండి గోవులను చూపిస్తూ కేవలం రూ.10లకు మాత్రమే పశుగ్రాసం విక్రయాలు సాగించేవారు. కాని దేవస్థానం అధికారులు ధనార్జనే లక్ష్యం తీరులో ప్రస్తుతం ప్రత్యేక కౌంటర్ ద్వారా పచ్చిగడ్డి అంటూ టికెట్‌ల ఏర్పాటుతో రూ.20లకు విక్రయాలకు పాల్పడుతున్న తీరు పట్ల భక్తాదుల నుండి అనేక విమర్శలు వినిపిస్తుండటం గమనార్హం. గోశాల ఏర్పాటుతో ఆలయ అధికారులు అరకొరగా పశుగ్రాసం అందిస్తున్న తీరు పట్ల పలువురు భక్తాదులు ప్రత్యేకంగా దృష్టి సారించి గతంలో ఉచితంగా పశుగ్రాసం కార్యాలయంలో అధికారులకు అందచేస్తూ తమ ధాతృత్వంను ప్రకటించారు. కాని ప్రస్తుతం ధనార్జనే లక్ష్యంగా రూ.20లకు ప్రత్యేక విక్రయ కేంద్రం కౌంటర్ ఏర్పాటుతో భక్తాదుల జేబులకు చిల్లులుగా దోపిడి విధానంకు శ్రీకారం చుట్టడం ఎంత వరకు సమంజసమని పలువురు భక్తాదులు బహిరంగంగా ప్రశ్నిస్తుండటం కొసమెరుపు. సదరు విషయంలో అధికారులకు వంతు పాడుతున్న ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల తీరు ఉండటం శోచనీయమనే పేర్కొనవచ్చన్న ఆరోపణలు వినిపిస్తుండటం విశేషం.

## వైభవంగా శ్రీ నెట్టికంటుని వెండి రథోత్సవం



ఆలయ ప్రారోత్సవంలో శ్రీవారి వెండి రథోత్సవం

**గుంతకల్లు, అక్టోబర్ 08 ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో శనివారం సాయంత్రం శ్రీవారి వెండి రథోత్సవంను ఆలయ అధికారులు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో శ్రీవారికి ప్రత్యేక పూజల అనంతరం సాయంత్రం వేదపండితులు, అర్చక బృందం సంయుక్తంగా శ్రీవారి ఉత్సవమూర్తిని విశేష అలంకరణ గావించిన వెండి రథములో ఉపస్థితించి ప్రత్యేక పూజల తదుపరి ఆలయ ప్రాకారోత్సవం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు, తాడిపత్రి సర్కిల్ డిఎస్‌పిలు యు.నరసింగప్ప, చైతన్యలు ముఖ్యఅతిథులుగా పాల్గొని శ్రీవారి సేవలలో పునీతులయ్యారు.

## స్వర్ణ దుకాణ సముదాయాలపై కర్నాటక పోలీసుల దాడులు

**- అదుపులో ఇద్దరు స్వర్ణదుకాణ యజమానులు..?**

**గుంతకల్లు, అక్టోబర్ 08 ప్రభాతవార్త**
గుంతకల్లు పట్టణంలో మధ్యాహ్నం కర్నాటక రాష్ట్ర పోలీసులు ఇద్దరు స్వర్ణ దుకాణాల, వారి నివాసాలపై దాడులు నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం. సదరు పోలీస్ బృందం ఉదయం మఫ్టీలో తిరుగుతూ ధర్మవరం గేటు రోడ్డులో ఉన్న ఓ స్వర్ణ దుకాణంపై దాడి చేసి సదరు దుకాణ యజమానిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే క్రౌన్‌టాకీస్ రోడ్డులోని మరో దుకాణంపై దాడి చేయడంతో అక్కడ సమీపంలోని స్వర్ణ దుకాణాల యాజమాన్యం అడ్డుకుని మీరు పోలీసులని ఎలా నమ్మాలని వారిని అడ్డుకోవడం జరిగింది. దీంతో వారు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు రావాలని స్వర్ణ దుకాణాల యాజమాన్యం కమిటీ సభ్యులకు ఆహ్వానించినట్లు తెలిసింది. సదరు పోలీస్ బృందం ఆహ్వానం మేరకు పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని స్థానిక పోలీసు అధికారులను సంప్రదించారు. వారి వద్ద ఆధారాలను చూపించాలని స్వర్ణకారుల సంఘం కమిటీ సభ్యులు పట్టుబట్టడంతో కర్నాటక పోలీసులు విచారణ నిమిత్తం తాము అదుపులోకి తీసుకుంటున్నట్లు పేర్కొనడం కొసమెరుపు. తమ వ్యక్తుల పట్ల కిడ్నాప్ లాగా, దొంగలుగా కాకుండా చట్టబద్ధంగా తీసుకు వెళ్లాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందని తమ పట్ల పట్టణంలో అగౌరవభావం కలుగకుండా చూడాల్సి న భాధ్యతలను విస్మరించడం పోలీసులకు తగదని వారు బహిరంగంగా పేర్కొంటున్నారు.

## ద్విచక్రవాహనం చోరీ

**కొత్తచెరువు,అక్టోబర్ 08, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన కొత్తచెరువులోని గ్రామ పంచాయతీ కేంద్రం గేటు ముందు నిలిపి ఉన్న ద్విచక్రవాహనంను గుర్తి తెలియని దుండగులు చోరీ చేసినట్లు బాధితులు తెలియజేశారు. వివరాల ప్రకారం కొత్తచెరువుకు చెందిన ఉపాధ్యాయుడు విశ్వేశ్వరయ్య తనకు చెందిన స్ప్లెండర్ వాహనాన్ని పంచాయతీ ఆవరణంలోని గేటు వద్ద నిలిపి తన పని నిమిత్తం బయటకు వెళ్ళారు. అయితే 10 నిమిషాల అనంతరం వచ్చి చూడగా అక్కడ తన ద్విచక్రవాహనం లేకపోవడంతో ఆందోళన చెందిన స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు. అయితే అదే ప్రాంతంలోనే గత మూడు నెలల క్రితం పంచాయతీ సిబ్బంది నారాయణ స్వామికి చెందిన టి.వి.ఎస్ ఎక్సెల్ వాహనం కూడా చోరీకి గురైనట్లు బాధితులు తెలియజేస్తున్నారు. ఇలా పలు వాహనాలు చోరీకి గురికావడం పట్ల కొత్తచెరువు గ్రామ పంచాయతీ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ పెంపుపై బళ్లారిలో బీజేపీ సంబరాలు



మహార్షి వాల్మీకి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, బీజేపీ నాయకులు

**బళ్లారి, అక్టోబర్08, ప్రభాతవార్త ;**
రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీవర్గాల రిజర్వేషన్ ప్రమాణశాతాన్ని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో నగరంలో శనివారంనాడు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పండగ వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు. స్థానిక బీజేపీ కార్యాలయం వద్ద గల మహర్షి వాల్మీకి విగ్రహానికి ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో క్షీరాభిషేకం జరిగింది. ఇదే సందర్భంలో జిల్లా మంత్రి శ్రీరాములు, రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజబొమ్మైల బ్యానర్‌కు సోమశేఖర్‌రెడ్డి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం 101 టెంకాయలు కొట్టి, బాణసంచా పేల్చి కార్యకర్తలు పరస్పరం స్వీట్లు పంచుకున్నారు. మాజీ ఎంపీ జె.శాంత, బుడా అధ్యక్షుడు ఎస్.మారుతిప్రసాద్, బీజేపీకి చెందిన నాయకులు, కార్పొరేటర్లు నినాదాలు చేస్తూ రిజర్వేషన్ పెంపు నిర్ణయం తమ బీజేపీ ప్రభుత్వం చేసిన సాహసోపేతమైన నిర్ణయమని జైకారాలు కొట్టారు. ఈ సందర్భంలో మాట్లాడిన ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి తమ బీజేపీ ప్రభుత్వం అంగీకరించిన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ పెంపు నిర్ణయం చర్యను స్వాగతిస్తున్నట్లు, ఎన్నో సంవత్సరాలుగా దళితులు జరుపుతున్న పోరాటానికి విజయం దక్కినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి బసవరాజబొమ్మై, జిల్లా మంత్రి బి.శ్రీరాములు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ, ఎస్టీవర్గాల రిజర్వేషన్ ప్రమాణశాతాన్ని పెంచుతామని చెప్పారని, మాట ప్రకారం నేడు నిర్ణయం తీసుకొని మంత్రివర్గం ఆమోదం పొందేలా చేశారని, దీంతో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలకు చెందిన ప్రజలు ఆనందోత్సవాలు జరుపుకుంటున్నారని చెప్పారు. తమ బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలపక్షాన నిలబడి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు జరుపుతూ ప్రజాభిమానాన్ని చూరగొన్నదన్నారు. మంత్రి శ్రీరాములు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ పెంపుపై నవంబర్‌లోగా ప్రకటన చేస్తామని, రక్తంతోనైనా రాసిస్తానని చెప్పారని, మాట ప్రకారమే నేడు ప్రభుత్వం రిజర్వేషన్‌పై అధికృత ప్రకటన చేసిందని చెప్పారు. ప్రభుత్వపు ఈ నిర్ణయంతో బళ్లారి, విజయనగర జిల్లాల్లో ఏడు ఎస్టీ నియోజకవర్గాల్లో బీజేపీ అభ్యర్థులు గెలిచి విజయబాహుట ఎగరవేస్తారని, ఇది తమ బీజేపీకి ప్లస్ పాయింట్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ 5న బళ్లారిలో రాష్ట్రస్థాయి ఎస్సీవర్గాల బృహత్ సమావేశం మంత్రి శ్రీరాములు నేతృత్వంలో ఘనంగా జరుగుతుందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి లక్షలాది మంది ప్రజలు పాల్గొంటారని తెలిపిన ఎమ్మెల్యే సోమశేఖర్‌రెడ్డి ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజబొమ్మై, మాజీ సీఎం యడియూరప్ప తదితర నాయకులు పాల్గొంటారని చెప్పారు.

## నియమాలను సవరించి ఎస్టీలకు పదోన్నతులకు అవకాశం కల్పించాలి

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త**
ఎస్‌జిటి ఉపాధ్యాయులు ఒక సబ్జెక్టులో పదోన్నతిని వద్దనుకుంటే తిరిగి వేరే సబ్జెక్టును ఎన్నుకునేందుకు ఒక సంవత్సరం వరకు అర్హత లేదని ప్రభుత్వ నిర్ణయం సరైనది కాదని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి, ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ సామల సింహాచలం ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో విడుదల ఆర్‌సినెంబర్ 877/డి2-3/2002 తేది 19/04/2002 ప్రకారం ఒకటికన్నా ఎక్కువ ప్రమోషన్ ఛానల్స్ ఉన్నప్పుడు ఒక ప్రమోషన్ తిరస్కరించిన రెండవ ప్రమోషన్‌కు అర్హత ఉంటుంది. కాబట్టి దీనినే ప్రభుత్వం అమలు చేసి ఎక్కువ మందికి ఆమోదయోగ్యమైన దానినే అమలు పరచాలని విన్నవించారు. వెంటనే ఈ నిర్ణయాన్ని సరిదిద్ది ఉపాధ్యాయులందరికీ న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.

04ATP13.qxd:04ATP13.qxd 09/10/22 10:17 PM Page 1



# లోకేష్ దిగజారుడు రాజకీయాలు విధి విధానాలు మార్చుకో

**- భవిష్యత్తులో మహిళలే చీపుర్లు, చాటలతో కొడతారు**

**- గడపగడప కార్యక్రమంలో పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ**



గడపగడపలో ఎస్సీ కాలనీలో శంకర్ నారాయణ పర్యటిస్తున్న దృశ్యం

**సోమందేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త**

దిగజారుడు, స్వార్థరాజకీయాలతో తెలుగు దేశం పార్టీ ఏనాడో భ్రష్టు పట్టి పోయిందని భవిష్యత్తులో పార్టీ విధి విధానాలు మార్చుకోకపోతే మహిళలే చీపుర్లతో, చాటలతో మిమ్మల్ని కొట్టే పరిస్థితి దాపురిస్తుందని, నారా లోకేష్‌కు పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఘాటుగా హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్, జగజ్జీవన రామ్ కాలనీల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచు గంగాదేవి నరసింహా మూర్తి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వాగత సత్కారాలు ఏర్పాటు చేసి బాణాసంచాలు పేల్చుతూ, పూలు జల్లుతూ శంకర్ నారాయణపై అభిమానం చూపించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో శంకర్‌నారాయణ పర్యటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి ఇంటికి అందుతున్న సంక్షేమ ఫలాల లబ్ధిని వారికి వివరిస్తూ భవిష్యత్తులో కూడా వైసిపి పార్టీకి ఓటు వేయాలని కోరారు. అనంతరం ఆంజనేయస్వామి సర్కిల్‌లో విలేకర్లతో మాట్లాడుతూ.. దిగజారుడు, స్వార్థరాజకీయాలతో తెలుగు దేశం పార్టీ ఏనాడో భ్రష్టు పట్టి పోయిందన్నారు. తమ ప్రభుత్వ పాలనలో కూడా టీడీపీ శ్రేణులు మహిళలకు అఘాయిత్యాలకు పాల్పడుతూ వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే రీతిలో వ్యవహరించడం సిగ్గు చేటు అన్నారు. ఇందుకు నిదర్శనం.. నిన్నటి రోజు నల్లచెరువు మండలంలో జరిగిన దుర్ఘటనే అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ ప్రభుత్వంపై విఘాతం కలిగిస్తూ తెలుగు దేశం పార్టీ అనేక అవకాశ వాద కార్యక్రమాలకు పాల్పడటం శోచనీయం అన్నారు. భవిష్యత్తులో తెలుగు దేశం పార్టీ నాయకులు, శ్రేణులను మహిళలు చీపురులతో కొట్టే సందర్భం చోటు చేసుకుంటుందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో సర్పంచు గంగాదేవి నరసింహామూర్తి, జడ్పిటిసి డిసి అశోక్, ఎంపిపి గంగమ్మవెంకటరత్నం, ఉప సర్పంచు వేణు, పలు గ్రామాల సర్పంచులు పలువురు ఎంపిటిసిలు, పలువురు వార్డు సభ్యులు పలు శాఖల అధికారులు పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి శంకర్ నారాయణను సన్మానిస్తున్న దళితులు, నాయకులు

## పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎస్సీ కమిషన్ చైర్మన్



**ఆత్మకూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త**

ఆత్మకూరు మండలం సనప గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోలియం బంకును శనివారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ అవకాశాన్ని వాహన దారులు సద్వినియోగం చేసుకోవాలని పెట్రోల్ పంప్ యజమాని సాకే ఎర్రిస్వామి విజ్ఞప్తి చేశారు.

పెట్రోల్ బంక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎస్సీ కమిషన్ చైర్మన్

# జితేంద్రగౌడ్, పెరుమాళ్ళ చర్చలు

**- నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన జితేంద్రగౌడ్, పిజేఆర్ - కార్యకర్తల్లో నూతనోత్సాహం**



జితేంద్రగౌడ్‌ను కలిసి చర్చిస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి

**పామిడి, అక్టోబర్ 08 ప్రభాతవార్త**

గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు ఆపార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి కలిసి రాబోవు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై శనివారం చర్చలు జరిపారు. రాబోవు ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలన్న ఉద్దేశ్యంతో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా ముందుకెళ్తూ అందుకనుగుణంగా శ్రేణులను సిద్ధం చేస్తూనే క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణంపై ఎప్పటికప్పుడు నాయకగణంతో చర్చలు జరుపుతుండటం గమనార్హం. గుంకల్లు నియోజకవర్గంలో పిజేఆర్ ట్రస్టు ద్వార సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ ఆపదలో ఉన్నవారిని అదుకుంటూ వారికి ఆరాధ్యదైవంగా మారి బలమైన నాయకునిగా గుర్తింపు పొంది గత సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిలో చేరిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి తన ట్రస్టు కార్యక్రమాలను కొనసాగిస్తూనే టిడిపి బలోపేతానికి కృషి చేస్తున్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు పదవులను అనుభవించిన వారంతా కార్యక్రమాల్లో నామమాత్రంగా పాల్గొనటం పార్టీ నిర్మాణంపై తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న కారణంగా ఆపార్టీ శ్రేణుల్లో నిస్తేజం నెలకొంది. ఈక్రమంలో పార్టీ ఇన్‌చార్జ్‌గా జితేంద్రగౌడ్ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూనే రాబోవు ఎన్నికలకు సన్నదం చేస్తుండగా ఇటీవల కాలంలో గ్రూపు రాజకీయాలు బహిర్గతమై ఒకప్పుడు టిడిపి కంచుకోటగా ఉన్నటువంటి పామిడిలో పార్టీ కనుమరుగయ్యే పరిస్థితులు దాపురించాయి. ఏప్రిల్ 20న జరిగిన చంద్రబాబునాయుడి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పెరుమాళ్ళ జీవానందరెడ్డి వందలాది మంది కార్యకర్తల మద్య కేక్‌ను కట్‌చేసి సంబరాలను జరుపుతూ రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఇటీవల కాలంలో హైదరాబాద్, విజయవాడలో పలుమార్లు చంద్రబాబునాయుడిని పెరుమాళ్ళ జీవానందరెడ్డి కలిశారు. రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్వంసకర పాలనను కొనసాగిస్తూ ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతూ జీవించే హక్కులను కాలరాస్తున్నారంటూ 'బాదుడే బాదుడు' కార్యక్రమంలో బాగంగా రాష్ట్ర వ్యాప్తింగా ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్య పరుస్తున్న చంద్రబాబునాయుడు అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్న క్రమంలో కర్నూలులో చంద్రబాబునాయుడును కలిసిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి జిల్లాకు ఆహ్వానిస్తూ ఆయన రాకను పురస్కరించుకుని పామిడి మండలం గజరాంపల్లి, అనంతపురం జిల్లా కేంద్రంలో పైలాన్‌ను ఆవిష్కరించి, ఫ్లెక్సీలను ఏర్పాటుచేసి ట్రస్టు సభ్యులు, తన అభిమానులను పెద్దఎత్తున పోగుచేసి స్వాగతం పలికారు. ఒంగోలులో జరిగిన పార్టీ మహనాడుకు బారీ కాన్వాయ్‌తో వెళ్ళారు. ఇప్పటికీ జిల్లా కేంద్రంలో టిడిపి అద్యక్షులు కాలువ శ్రీనివాసులు, జిల్లా నేతలంతా పెరుమాళ్ళ జీవానందరెడ్డిని ఆయన ఇంటికెళ్ళి కలుస్తూనే ఉన్నారు. ఈనేపద్యంలో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు లక్ష్యానికి అనుగుణంగా నియోజకవర్గంలో ప్రజాదరణ కలిగిన జితేంద్రగౌడ్, పెరుమాళ్ళ జీవానందరెడ్డి ఇరువురు కలిసి చర్చలు జరుపుతూ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టగా నియోజకవర్గంలోని టిడిపి శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి మాజీ జడ్పీ చైర్మెన్ కే.సి.నారాయణ కుమారుడు నియోజకవర్గ నాయకులు కే.సి.హరి, గుంతకల్లు మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ బండారు ఆనంద్‌ను కలిసి రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి మనందరం కలిసికట్టుగా కృషి చేస్తూ చంద్రబాబునాయుడును మరోసారి ముఖ్యమంత్రిగా చేద్దామని తెలియజేయటం గమనించదగ్గ విషయం.



కే.సి.వారితో చర్చిస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి



బండారు ఆనంద్‌తో పెరుమాళ్ళ జీవానందరెడ్డి

# ప్రజా సంక్షేమమే సీఎం సంకల్పం

**- అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**



లబ్దిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, అక్టోబర్ 8 ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనను అందిస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 38వ డివిజన్ పరిధిలో స్థానిక కార్పోరేటర్, నగర మేయర్ నదీమ్ అహ్మద్‌తో కలిసి శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించి, స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు కాలువలు, రోడ్లు అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా విప్లవాత్మక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల మన్ననలను చూరగొంటున్నారన్నారు. నేడు రాష్ట్రంలో మూడేళ్ల పాలనలోనే ప్రవేశ పెట్టిన అనేక పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. స్థానికులు తీసుకొస్తున్న సమస్యలను సచివాలయ సిబ్బంది, వార్డు వాలెంటీర్లు నమోదు చేసుకుని త్వరితగతిన వాటిని పరిష్కరించే దిశగా చూడాలని ఆదేశించారు. అంతేకాకుండా రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి అంచనాలను తయారు చేసి పంపించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేటర్లు అనిల్‌కుమార్‌రెడ్డి, కమల్‌భూషణ్, ఇషాక్, సంపంగి రామాంజినేయులు, సుజాత, మైనార్టీ, నాయీబ్రాహ్మణ, శ్రీనివాసులు, కార్పోరేషన్ డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, వైసీపీ సీనియర్‌నేతలు అనంత చంద్రారెడ్డి, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, బిసి రమేష్‌గౌడ్, పెన్నోబిలేసు, దేవాంగం రామయ్య, ఖాజా, మారుతినాయుడు, నరసింహులు, గంగాధర్, డీలర్ చెన్నారెడ్డి, మహిళా నేతలు శోభ, భారతి తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ పట్టభద్రుల టీచర్స్ ఎన్నికల పై అవగాహన సదస్సు



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి,సీఈవో సాంబశివారెడ్డి

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 8 ప్రబాతవార్త**

మండల పరిదిలోని రోటరీపురం గ్రామ సమీపంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా రాష్ట్ర పాఠశాలల నియంత్రణ పర్యవేక్షణ కమిషన్ సీఈవో ఆలూరి సాంబశివారెడ్డి పాల్గొని వారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతుశింగనమల నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు నాయకులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు టీచర్స్ ఎన్నికల పరిశీలకులుఎమ్మెల్సీ శివరామిరెడ్డి హాజరైయి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి శింగనమల నియోజకవర్గం లోని ప్రజాప్రతినిధులు,వైస్సార్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ రథసారధ్యంలో అభివృద్ధి సంక్షేమ పథకాల వెల్లువ

**- ఎమ్మెల్యే దుద్దుకుంట**



ప్రజలతో మమేకమైన దుద్దుకుంట

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రథసారధ్యంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు వెల్లువెత్తి ప్రజలు నీరాజనాలు పడుతున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి స్పష్టంచేశారు. ఈసందర్భంలో మండలంలోని సున్నంపల్లి సచివాలయ పరిధిలో శనివారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటి గడపను సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సిఎం జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి నభూతో నభవిష్యత్ అన్న చందాన ముందుకు దూసుకుపోతోందన్నారు. ముఖ్యంగా దేశంలో ఎక్కడా కూడా అమలు కాని సచివాలయ, వాలంటీర్ వ్యస్థను తీసుకువచ్చి సంక్షేమ, అభివృద్ధి ఫలాలను లబ్ధిదారుల ఇంటి వద్దకే చేర్చిన తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతు భరోసా, అమ్మఒడి, విద్యాదీవెన, విద్యాకానుక, వసతిదీవెన, చేయూత, ఆసరా వంటి ఎన్నో వినూతన్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసి నేడు ప్రతి ఇంటా దీపావలి వెలుగుజిలుగులను తీసువచ్చాడని ఎమ్మెల్యే కితాబునిచ్చారు. గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, ఇతర మౌళిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామణ ప్రాంత ప్రజలకు వెసలుబాటు కల్పించాలన్నారు. దీంతో పాటు రైతులు, మహిళా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కార మార్గాన్ని చూపించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో అడుగడుగా ఎమ్మెల్యే దుద్దుకుంట నీరాజనాలు పట్టి పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమాభిమానులు, ఆదరణతో తన బాధ్యత మరింత పెరిగి ప్రజాసేవలో తన శక్తి వంచన లేకుండా అహరి న్నషలు శ్రమిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తుమ్మల పర్వీన్‌భాను, జడ్పిటిసి కుర్లి దామోదర్‌రెడ్డి, ఎంపిడిఓ పోలప్ప, తహశీల్దార్ శ్రీధర్, కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, అగ్రి బోర్డు చైర్మెన్ లక్ష్మిరెడ్డి, రైతు సంఘం నాయకులు మలక ఆశ్వర్థరెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్మెన్ రామసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు తొట్లి రంగారెడ్డి, గోవిందు, ఎరికె రామచంద్రారెడ్డి, మాకం వెంకటరమణప్ప, చిట్వేల్ బాబు, జగన్‌మోహన్‌చౌదరి, భారతి సిమెంట్ రఫి, ఎంపిటిసి గంగులప్ప, కోళ్ల క్రిష్ణారెడ్డి, మల్లూరి బయపరెడ్డి, చిన్నప్పయ్య, ప్రభాకర్‌నాయుడు, ఈఓఆర్‌డి రాజశేఖర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జయమ్మ, ఎస్సై గోపితోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ విప్ కాపు సమక్షంలో**

# టీడీపీ నుంచి వైకాపాలో చేరిక

**- ప్రభుత్వ పథకాలు, కాపు నాయకత్వం మెచ్చి వైసిపిలోకి వచ్చాం - వైకాపా పార్టీ ఎన్నటికీ వీడం - 40 కుటుంబాలను సాదరంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్ - జై జగన్.. జై కాపు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ భారీగా నినాదాలు**



వైకాపాలో చేరుతున్న టీడీపీ నేతలకు కండువా వేస్తున్న కాపు రామచంద్రారెడ్డి

**గుమ్మఘట్ట, అక్టోబర్ 8 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా వైకాపా అధ్యక్షులు, జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్ రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సమక్షంలో మండల పరిధిలోని మారెంపల్లి గ్రామ టీడీపీ పార్టీకి సంబంధించిన ముఖ్య నాయకులు నీలప్ప, విరుపాక్షప్ప ఆధ్వర్యంలో దాదాపుగా 40 కుటుంబాలు శనివారం వైఎస్ఆర్‌సిపిలోకి చేరారు. జై జగన్.. జై కాపు రామచంద్రారెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ వైసీపీ పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, వైసిపి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నీలప్ప, విరుపాక్షప్ప మాట్లాడుతూ.. వైఎస్ఆర్ జగనన్న పాలన మెచ్చి, సంక్షేమ పాలన ద్వారా ప్రజలకు జరుగుతున్న మంచినిచూసి, రాయదుర్గంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్న కాపు రామచంద్రారెడ్డి సమక్షంలో వైకాపాలోకిరావడం జరిగిందన్నారు. వైఎస్ఆర్‌సిపిని ఎన్నఇకీ వీడమన్నారు. కాపు నాయకత్వంలో పనిచేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు ప్రభుత్వం తరుపున అందే ప్రతి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆకాంక్షల మేరకు సుస్థిరమైన సుపరిపాలన కొనసాగిస్తున్నారు. ఈ వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగింది. అవినీతి రహిత, కులమతాలకు పార్టీలకు అతీతంగా అద్భుతమైన పాలన కొనసాగిస్తున్నారన్నారు. జగనన్న సపరిపాలన చూసి ఎంతో మంది వైసీపీ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారు. మారంపల్లి గ్రామంలో వైసీపీ పార్టీలోకి నీలప్ప విరుపాక్ష సమక్షంలో చేరిన ప్రతి ఒక్కరికీ సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మఘట్ట జడ్పిటిసి పిఎస్ మహేష్, మండల కన్వీనర్ బోయ మంజునాథ్, వైకాపా మండల మాజీ కన్వీనర్ గొల్లపల్లి లక్ష్మి కాంతారెడ్డి, క్లాస్‌వన్ కాంట్రాక్టర్ ఆర్‌టి కాంతరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడప వద్దకే సంక్షేమ పథకాలు -ఎమ్మెల్యే



ఆంజినేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

**తనకల్లు, అక్టోబర్ 8 ప్రభాతవార్త**

మండలం గ్రామ సచివాలయం-2 పరిధిలోని రాచువారిపల్లి, లక్ష్మినాయక్ తాండ, బద్దే నాయక్ తాండా, గోపినగర్ గ్రామాలలో శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్దారెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం 79 రోజులు నిర్వహించారు. ఎమ్మెల్యేకి గ్రామ ప్రజలు పూలమాలలతో, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మొదట ఆంజినేయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలను అభిమానంతో పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుని అక్కడే ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరిస్తూ ముందుకు సాగారు. గ్రామంలో గల సమస్యలను కనుగొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ వాటిని అక్కడికక్కడే పరిష్కరించి పరిష్కారం కానటువంటి సమస్యను త్వరగా పరిష్కరించే విధంగా ఆదేశాలు జారీ చేశారు. శాంతమ్మకు చేయూత అందలేదని ఎందుకంటే 10 ఎకరాలు పైన భూమి ఉన్నట్లు చెప్పారని ఎమ్మెల్యే గారికి తెలుపగా ఎమ్మెల్యే స్థానిక తహశీల్దార్‌తో మాట్లాడి ఆమెకు గల ఒకటిన్నర ఎకరా పొలంకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలని ఆదేశించారు. జెజెఎం పనులు త్వరగా పూర్తి చేయాలని, ప్రస్తుత ఏజెన్సీ పనిచేయకపోతే పనులను వేరే వారికి కేటాయించాలని ఆదేశించారు. తనకల్లు-2 గ్రామ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదన్నారు. తను చేపట్టిన సంక్షేమ పథకాలు ఏ విధంగా ప్రజలకు చేరువయ్యాయో తెలుసుకునేందుకు ఈకార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎండి ఇస్మాయిల్, మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, సర్పంచులు సరస్వతి, సురేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులునాయుడు, ఎంపిటిసిలు మాధవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, కొండా మల్లికార్జున, మబ్బు అశోక్‌వర్ధన్‌రెడ్డి, రాందేశాయ్, భక్తవత్సల రెడ్డి, శ్రీకంఠరెడ్డి, నీలకంఠారెడ్డి, బాబాఫక్రుద్దీన్, చిదానందరెడ్డి, సుధాకర్, మస్తాన్‌రెడ్డి, రమణప్పనాయుడు, త్రిజేశేఖర్‌రెడ్డి, రాధాకృష్ణ, వెంకటరమణ నాయక్, ఎంపిడిఓ, పూల నర్సింలు, తహశీల్దారు మధునాయక్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున, వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్, ఎస్సై రాంభూపాల్ యాదవ్, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

## వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టండి

**- రివ్యూ మీటింగ్‌లో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి**



రివ్యూ మీటింగ్ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

**కదిరి, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**

కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు సంబంధించి ఇంటి నిర్మాణాలను వేగవంతంగా చేయాలని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ డిఈ షామీర్‌బాష, ఏఈలు, వర్క్ఇన్‌స్పెక్టర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ అన్ని మండలాలను అహుడా పరిధిలోకి చేర్చడం వల్ల హౌసింగ్ మంజూరు చేయడంలో ఏ మాత్రం ఆలస్యం కాదన్నారు. దానికి అనుకూలంగా మనమంతా సమిష్టిగా కృషి చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారు ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ప్రజా సంక్షేమమే వైఎస్ఆర్ పాలన - ఎమ్మెల్యే

**యాడికి, అక్టోబర్ 8 ప్రభాతవార్త**

ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్దే వైఎస్ఆర్ పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. యాడికి పట్టణంలోని చౌడేశ్వరికాలనీలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి మహిళలతో మాట్లాడుతూ సిఎం జగన్ మూడేళ్లలో అనేక పథకాలు అమలు చేస్తూ ప్రతి ఇంటికి ఇచ్చిన మొత్తాన్ని చదివి వినిపించారు. అలాగే సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, భోగాతి బ్రహ్మానందరెడ్డి, బాలరమేష్, సర్పంచు అనురాధ, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపిటిసిలు వెంకటనాయుడు, నాగరాజు, రామ్మోహన్, తహశీల్దార్ అలెగ్జాండర్, పామిశెట్టి నాగరాజు, తిరుపతి, రామచంద్రుడు, సచివాలయం కార్యదర్శులు రామ్‌సతీష్, హాజి, శోభారాణి, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి